క్లుప్తంగా

అంబులెన్స్‌లో ప్రసవం



మంగపేట: మండలంలోని కమలాపురం రిస్పాకాలనీ చెందిన బోయ అనూష అనే గర్భిణి పురిటి నొప్పులతో బాధపడుతుండగా కుటుంబ సభ్యులు 108 వాహనానికి సమాచారం అందించారు. ఈ క్రమంలో అంబులెన్స్‌లో ఏటూరునాగారం ఏరియా ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గ మధ్యలో పండంటి బాబుకు జన్మనిచ్చింది. ఆశవర్కర్ ప్రభావతి సాయంతో 108 సిబ్బంది డెలివరీ చేశారు. తల్లీ, బిడ్డ క్షేమంగా ఉండటంతో తదుపరి వైద్యం అందించేందుకు ఆసుపత్రిలో చేర్పించారు.

పరామర్శ



ములుగు రూరల్: తాటి చెట్టు పైనుంచి పడిన మండలంలోని అబ్బాపురం గ్రామానికి చెందిన గీతకార్మికుడు తాళ్లపల్లి శంకరయ్య గౌడ్‌కు ఎక్స్‌గ్రేషియా అందించాలని కల్లు గీత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుండెబోయిన రవిగౌడ్ ప్రభుత్వాన్ని కోరాడు. సోమవారం శంకరయ్య ప్రమాదవశాత్తు చెట్టు పైనుంచి కింద పడి తీవ్రంగా గాయపడ్డాడు. దీంతో ములుగు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న శంకరయ్యను రవి పరామర్శించారు. మండల ప్రధాన కార్యదర్శి మోలుగురి మొగిలి గౌడ్, అబ్బాపూర్ గౌడ సంఘం అధ్యక్షులు అనగొండ శంకరయ్య, ఉపాధ్యక్షులు సదయ్య, వెంకటేష్, జనార్దన్, సదానందం పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలపై అవగాహన

మొగుళ్లపల్లి: మండలంలోని మేదరమెట్ల గ్రామంలో ప్రభుత్వ పథకాలపై తెలంగాణ సాంస్కృతిక సారధి ఎర్రన్న కళాబృందం ఆధ్వర్యంలో సోమవారం అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా కళాకారుల బృందం సభ్యులు యాకుబ్ మాట్లాడుతూ.. ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ నెల 24 నుంచి మేదరమెట్ల గ్రామంలో కంటివెలుగు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కంటి సమస్యలు ఉన్నవారు ఉచితంగానే చికిత్స చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అరవింద్, పంచాయతీ సెక్రెటరీ శారద, ఎంపీటీసీ రాజేశ్వరరావు, గొల్ల రవి, టీం సభ్యులు ఎర్రన్న, దుప్పటి రవి పాల్గొన్నారు.

భూమి పూజ

మహదేవపూర్: మండలంలోని రెండు గ్రామ పంచాయతీలకు మంజూరైన నూతన భవనాలకు ఎంపీపీ రాణిబాయి, జెడ్పీటీసీ అరుణ సోమవారం భూమిపూజ చేశారు. మహదేవపూర్ మండలంలోని ఎడపల్లి గ్రామపంచాయతీ, అంబట్‌పల్లి గ్రామ పంచాయతీలకు నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణాల కోసం జాతీయ ఉపాధిహామీ పథకం ద్వారా ఒక్కొక్క గ్రామ పంచాయతీ నిర్మాణానికి రూ.20 లక్షలు మంజూరు అయినట్లు తెలిపారు. ఎంపీటీసీ జయశ్రీ, సర్పంచ్ విలాస్ రావు, సర్పంచ్ చిన్న మల్లయ్య ఉన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరికి గాయాలు

కాటారం: మండల కేంద్రంలోని చింతకాని క్రాస్ సమీపంలో సోమవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో నారమల్ల సారయ్య అనే పాత్రికేయుడు తీవ్ర గాయాలపాలయ్యాడు. వివరాల్లోకి వెళ్తే విధి నిర్వహణలో భాగంగా చింతకాని వైపు వెళ్లి ద్విచక్రవాహనంపై వస్తున్న సారయ్య చింతకాని క్రాస్‌కు సమీపంలో రోడ్డుపై పడిపోయాడు. తీవ్ర గాయాలపాలైన సారయ్యను గుర్తించిన వాహనదారులు చికిత్స నిమిత్తం మండల కేంద్రంలోని ఓ ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. మెరుగైన వైద్యం కోసం భూపాలపల్లిలోని ఆస్పత్రికి తరలించారు. రోడ్డు ప్రమాదానికి గల పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

పేకాట రాయుళ్ల అరెస్ట్

చిట్యాల: మండల కేంద్రంలో పేకాట ఆడుతున్న ఐదుగురు వ్యక్తులను సోమవారం అదుపులోకి తీసుకుని వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై గుర్రం కృష్ణ ప్రసాద్ తెలిపారు. ఎస్సై తెలిపిన కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. మండల కేంద్రంలో పెట్రోలింగ్ చేస్తున్న క్రమంలో నార్ల రాజు ఇంటి వెనుకాల పేకాట ఆడుతున్నారనే సమాచారంతో అక్కడికి వెళ్లగా అక్కడ ఐదుగురు వ్యక్తులు పేకాట ఆడుతున్నారని తెలిపారు. వారిలో చిలుముల శ్రీనివాస్, గుర్రం అరవింద్, సాద మొగిలి, పిట్టల రవీందర్, నేపాలి రాజేష్ పట్టుబడినట్లు పేర్కొన్నారు. వారి వద్ద నుంచి రూ.1450 నగదు స్వాధీనం చేసుకుని ఐదుగురు నిందితులపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. పోలీస్ సిబ్బంది గౌస్, సిద్దార్థ, లింగన్న తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

మంగపేట: తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ గిరిజనేతరుల సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో అంబేద్కర్ భవన్ నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు సోమవారం ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీకి ముందుగా అంబేద్కర్ భవన్‌లో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన సుమారు 200 మందితో గిరిజనేతరులు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. మంగపేట మండలం ఏజెన్సీ, నాన్‌ఏజెన్సీ అనే విషయం హైకోర్టులో పెండింగ్‌లో ఉన్నప్పటికి రెవెన్యూ అధికారులు ఏజెన్సీ సర్టిఫికెట్లు జారీ చేయడం చట్ట విరుద్ధమన్నారు. అనంతరం ర్యాలీగా వెళ్లి పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తహసీల్దార్ శ్రీనివాసులుకు అందజేశారు. ధరణి పోర్టల్ విషయంపై కోర్టు ఆర్డర్ ప్రకారంగా మండలంలో ధరణీలో భూమార్పిడి చేసుకునే విధంగా గిరిజనేతరుకు అవాశంకలించాలన్నారు. పట్టా ఉన్న ప్రతి ఒక్కరికి ఇంటి నిర్మాణం కోసం నాలా అనుమతి ఇవ్వాలని, మంగపేట మండలం ఏజెన్సీ, నాన్‌ఏజెన్సీ కేసు హైకోర్టులో పెండింగ్‌లో ఉన్నందున ఏజెన్సీ సర్టీ ఫికెట్లు ఇవ్వకూడదన్నారు. ఈ కార్యక్రమంలో గిరిజనేతర సంఘం నాయకులు చింతా పున్నారావు, బండ జగన్‌మోహన్‌రెడ్డి, అనుముల రాఘవరెడ్డి, పగిడిపల్లి వెంకటేశ్వర్లు, బసారికాని హరికృష్ణ, పరికి శ్రీను, ఎల్‌పీ ముత్యాలు, దీగొండ కాంతారావు, ముత్తినేని ఆదినారాయణ, గోనె శ్రీనివాస్‌రెడ్డి, పయ్యావుల నర్సింహారావు, పసుపులేటి సుబ్బారావు, తూడి భగవాన్‌రెడ్డి, నాధారపు వీరస్వామి, కంచర్ల దుర్గారావు, కోడెల నరేష్, చిలకమర్రి శ్రీనివాస్, తోట అశోక్‌కుమార్, ముప్వ రావు, కోటేశ్వర్‌రావు, భసవోజు ప్రవీన్‌కుమార్, మార్పుల వెంకట్‌రెడ్డి, నర్రా శివప్రసాద్, కాటూరి సుగుణ, పగిడిపల్లి చంద్రం, ఎంపెల్లి వీరస్వామి, నిమ్మగడ్డ ప్రవీణ్, సురేష్ పాల్గొన్నారు.



తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

నిరుద్యోగులను మోసంచేసిన ప్రభుత్వం



నిరసన కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు

ములుగు రూరల్: టీఎస్‌పీఎస్‌సీ పేపర్ లీకేజీలకు కారణమైన మంత్రి కేటీఆర్‌ను క్యాబినేట్ నుంచి బర్తరఫ్ చేయాలని భారతీయ జనతా పార్టీ నియోజకవర్గ కన్వీనర్ సిరికొండ బలరాం డిమాండ్ చేశారు. ఈ మేరకు పార్టీ ఆధ్వర్యంలో జిల్లాకేంద్రంలోని గాంధీ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమంలో స్వరాష్ట్రం ఎర్పడితే ఉద్యోగ అవకాశాలు పెరుగుతాయని విద్యార్థులు ఆత్మ బలిదానాలు చేసుకొని రాష్ట్రం సాధిస్తే రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులను మోసం చేసిందని అన్నారు. పేపర్ లీకేజీలకు పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని అన్నారు. గ్రూప్ 01 నోటిఫికేషన్ అభ్యర్థులకు రూ.లక్ష పరిహారం చెల్లించాలని అన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు అజ్మీర క్రిష్ణవేని నాయక్, తాటి కృష్ణ, రాజునాయక్, నగరపు రమేష్, జవహార్‌లాల్, భిక్షపతి, జనార్దన్, ఉత్తమ్‌కుమార్, స్వప్న, రవీంద్రాచారి, రాకేష్‌యాదవ్, రాకేష్‌రెడ్డి, సురేందర్, రాంబాబు, కిషోర్‌నాయక్, కృష్ణాకర్, పరమేశ్వర్, హరీఫ్, దేవ్‌సింగ్ ఉన్నారు.

బ్రెయిన్‌స్ట్రోక్‌తో భద్రయ్య మృతి

- అవయవాలు దానం చేసిన కుటుంబసభ్యులు



పరామర్శిస్తున్న తస్లీమా

వెంకటాపురం(ఎం): మండల కేంద్రానికి చెందిన రామప్ప ఆలయ మాజీ డైరెక్టర్, కాంగ్రెస్‌పార్టీ సీనియర్ నాయకుడు కుమ్మరి భద్రయ్య ఆదివారం హైదరాబాద్‌లోని ఓ ఆస్పత్రిలో బ్రెయిన్ స్ట్రోక్‌తో మృతిచెందాడు. మృతుడి కుటుంబ సభ్యులు భద్రయ్య అవయవలను దానం చేసి ఔన్నత్యాన్ని చాటుకున్నారు. అవయవాలు దానం చేయడం వలన మరికొంతమంది జీవితాల్లో వెలుగులు నింపవచ్చనే ఉద్దేశ్యంతో చేసినట్లు మృతుడి భార్య శారద తెలిపారు.

పరామర్శ

భద్రయ్య కుటుంబాన్ని ములుగు, భూపాలపల్లి జిల్లాల సబ్ రిజిస్ట్రార్ తస్లీమా మహ్మద్ సోమవారం పరామర్శించారు. అవయవదానం చేయడానికి అంగీకరించిన కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. తస్లీమా వెంట సర్వర్ చారిటబుల్ ట్రస్ట్ -ఫౌండేషన్ సభ్యులు, గ్రామస్తులు ఉన్నారు.

నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

ములుగు రూరల్(గోవిందరావుపేట): అకాల వర్షం కారణంగా నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని సీపీఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వెంకట్‌రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలోని పస్రాలో ఆదివారం రాత్రి ఈదురు గాలులతో కూడిన భారీ వర్షం కారణంగా దెబ్బతిన్న పంటలను సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మిర్చి రైతులు తీవ్రంగా నష్టపోయారని అన్నారు. నష్టపోయిన వారిని గుర్తించి తగిన న్యాయం చేయాలని అన్నారు. పార్టీ మండల కార్యదర్శి తీగల ఆదిరెడ్డి, రాజేష్, కడారి నాగరాజు, సూర్యనారాయణ, అశోక్, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.



మిర్చి పంటను పరిశీలిస్తున్న వెంకట్‌రెడ్డి

కోటయ్య మృతి పార్టీకి తీరని లోటు



నివాళులర్పిస్తున్న గోవింద్‌నాయక్

వెంకటాపురం(ఎం): బీఆర్‌ఎస్‌పార్టీ సీనియర్ నాయకుడు మర్రి కోటయ్య మృతి బీఆర్‌ఎస్ పార్టీకి తీరని లోటని జిల్లా గ్రంథాలయ చైర్మన్ కోరిక గోవింద్‌నాయక్ అన్నారు. మండలంలోని ఎల్లారెడ్డిపల్లె గ్రామానికి చెందిన సీనియర్ నాయకుడుమర్రి కోటయ్య ఆదివారం రాత్రి గుండెపోటుతో మృతి చెందగా గోవింద్ నాయక్ సోమవారం బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో వెంకటాపురం సర్పంచ్ మేడబోయిన అశోక్, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు లింగాల రమణారెడ్డి, రైతుబంధు జిల్లా కమిటీ సభ్యుడు కూరెళ్ల రామాచారి, బీఆర్‌ఎస్ నాయకులు పోశాల వీరమల్లు, చింతిరెడ్డి ప్రసాద్ రెడ్డి, నర్ర భద్రయ్య బోయిని సదయ్య, తదితరులు పాల్గొన్నారు.

స్నేహితుడి కుటుంబానికి చేయూత

ములుగు రూరల్(గోవిందరావుపేట): గోవిందరావుపేట మండలం పస్రాకు చెందిన మాసిక సుబాష్ అనారోగ్యంతో మృతి చెందాడు. దీంతో అతడితో కలిసి జెడ్పీ ఉన్నత పాఠశాలలో 2002-03లో పదో తరగతి చదువుకున్న స్నేహితులు బాధిత కుటుంబానికి సోమవారం చేయూతనందించారు. సుబాష్ ఇద్దరు కుమార్తెల పేరున సుకన్య సమృద్ధి యోజన పథకంలో రూ.30 వేలను డిపాజిట్ చేసి బాండ్‌లను బాధిత కుటుంబానికి అందించారు. ఈ కార్యక్రమంలో బీరెడ్డి సాంబశివ, సతీష్‌రెడ్డి, సారయ్య, సతీష్, రాజేష్, రమేష్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.



చేయూతనందిస్తున్న మిత్రులు

‘చలో ఢిల్లీ’ని విజయవంతం చేయండి



మాట్లాడుతున్న అంబాల చంద్రమౌళి

భూపాలపల్లి రూరల్: ఎస్సీ వర్గీకరణ చేపట్టాలని ఈనెల28న ఢిల్లీలో చేపట్టిన చలో ఢిల్లీ కార్యక్రమానికి జిల్లా నుంచి అధిక సంఖ్యలో పార్టీ కార్యకర్తలు తరలివచ్చి విజయవంతం చేయాలని మహాజన సోషలిస్ట్ పార్టీ (ఎంఎస్‌పీ) జిల్లా ఇన్‌చార్జ్ అంబాల చంద్రమౌళి పిలుపునిచ్చారు. సోమవారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 28 సంవత్సరాలుగా ఎస్సీ వర్గీకరణ కోసం మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో నిరంతరం అలుపెరగని పోరాటాలు చేయడం జరుగుతుందన్నారు. అధికారంలోకి రాగానే 100 రోజుల్లో వర్గీకరణ అమలు చేస్తామని బీజేపీ మేనిఫెస్టోలో పెట్టిందని అధికారంలోకి వచ్చి 9 సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ వర్గీకరణపై నోరు మెదపడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కో-కన్వీనర్ నోముల శ్రీనివాస్, నియోజకవర్గ ఇన్‌చార్జ్ గాజుల భిక్షపతి, మండల కన్వీనర్ అంతడుపుల సురేష్, పట్టణ కన్వీనర్ రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.

దెబ్బతిన్న పంటల పరిశీలన

మొగుళ్లపల్లి: గత రెండు రోజులుగా కురుస్తున్న వడగళ్ల వర్షాలకు దెబ్బతిన్న పంటలను మండలంలోని పలు గ్రామాల్లో సోమవారం వ్యవసాయశాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు పరిశీలించారు. మండల వ్యాప్తంగా క్షేత్రస్థాయి పరిశీలనలో ప్రాథమిక అందనా ప్రకారం మొక్కజొన్న 1132 ఎకరాలు, మిర్చి 340, పుచ్చకాయ 46 ఎకరాలు దెబ్బతిన్నట్లు అధికారులు అంచనా వేశారు. రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ప్రభుత్వం అన్నివిధాలుగా ఆదుకుంటుదని జెడ్పీటీసీ జోరుక సదయ్య అన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయశాఖ అధికారి సురేందర్ రెడ్డి, ఆయా గ్రామాల ఎఈఓలు నాగరాజు, శ్రీకాంత్, యోగిత, జ్యోత్స్న, ప్రవళిక, జిల్లా ఉద్యానవనశాఖ అధికారి సంజీవరావు, మండల ఉద్యానవనశాఖ అధికారి సునీ, పిడిసిల్ల సర్పంచ్ ప్రభాకర్ రెడ్డి, రైతులు దేవెందర్, లింగారెడ్డి, శ్రీనివాస్, రామచందు తదితరులు పాల్గొన్నారు.

టేకుమట్లలో..

టేకుమట్ల: మండలంలో మూడు రోజులుగా కురిసిన అకాల వర్షాలకు పంటలు దెబ్బతిన్నాయి. కాగా మండల వ్యవసాయాధికారి శ్రీనివాస్ సోమవారం మండలంలోని పలు గ్రామాల్లోని పంటలను పరిశీలిఆంచి నష్టాన్ని అంచనా వేశారు. మొక్కజొన్న 212, మిరప 223, వరి 52 ఎకరాల్లో నష్టం జరిగినట్లు ధ్రువీకరించారు.

రేగొండలో..

రేగొండ మండలంలోని పలు గ్రామాల్లో రేగొండ మండల వ్యవసాయాధికారి వాసుదేవరెడ్డి వర్షాలకు దెబ్బతిన్న పంటలను పరిశీలించారు. ప్రాథమికంగా మొక్కజొన్న 445, మిరప 175, మామిడి 25 ఎకరాల్లో పంట నష్టం జరిగినట్లు తెలిపారు.

సమన్వయంతో పనిచేయాలి



మాట్లాడుతున్న సర్పంచ్ రామ్మూర్తి



మాట్లాడుతున్న కార్యదర్శి రమాదేవి

ఏటూరునాగారం: గ్రామంలో ప్రజలకు కావాల్సిన అవసరాలను తీర్చేందుకు అన్నిశాఖల అధికారులతో సమన్వయంతో పనిచేయాలని సర్పంచ్ ఈసం రామ్మూర్తి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ ఆవరణలో అంత్యోదయ గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. గ్రామంలో 29 శాఖలకు చెందిన సమస్యలను గుర్తించి వాటిని యాప్‌లో అప్‌లోడ్ చేయాలన్నారు. వాటి వివరాలను సకాలంలో అందించడానికి ఆయాశాఖల సిబ్బంది, జీపీ సిబ్బంది సమన్వయం కావాలని కోరారు. సమస్యలు ఉంటె వెంటనే సమాచారం ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో జెడ్పీకోఆప్షన్ సభ్యురాలు వలియాబీ, ఉప సర్పంచ్ కర్ల అరుణ, వార్డు సభ్యురాలు నాగమణి, ఇతర శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

సమస్యలను గుర్తిస్తున్నాం..

మండలంలోని చిన్నబోయినపల్లి పరిధిలోని ఆయా వార్డులో నెలకొన్న సమస్యలను గుర్తిస్తున్నట్లు పంచాయతీ కార్యదర్శి రమాదేవి తెలిపారు. గ్రామ పంచాయతీ ఆవరణలో సోమవారం అంత్యోదయ గ్రామ సభ నిర్వహించారు. ప్రజల ద్వారా సమస్యలను తెలుసుకొని యాప్‌లో అప్‌లోడ్ చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చేల లక్ష్మి, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఉద్యోగ లక్ష్యంతో ముందుకు సాగాలి



ఎస్ఎస్ తాడ్వాయి: మెటీరియల్ పంపిణీ చేస్తున్న భుక్యా దేవ్‌సింగ్

ఎస్ఎస్ తాడ్వాయి: నిరుద్యోగులు ఉద్యోగ లక్ష్యంతో ముందుకు సాగాలని వీఆర్‌ఎస్ మున్సిపల్ కమిషనర్ భుక్యా దేవ్‌సింగ్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో వివిధ గ్రామాల్లోని 60 మంది నిరుద్యోగ యువతి, యువకులకు గ్రూప్2, గ్రూప్4 కు సంబంధించిన స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సామాజికవేత్త దొంతి విజేందర్ రెడ్డి, సేవాలాల్ రాష్ట్ర నాయకులు రాహుల్ రాజకుమారు పాల్గొన్నారు.

మంగపేట: ప్రతి నిరుద్యోగ యువతీ యువకులు ఉద్యోగ సాదనే జీవిత లక్ష్యంగా చేసుకుని కష్టపడి చదివి ముందుకు సాగాలని సామాజిక వేత్త, మున్సిపల్ కమిషనర్(విఆర్ఎస్) దేవ్‌సింగ్ అన్నారు. మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 120 మంది నిరుద్యోగ యువతీ యువకులకు గ్రూప్2, గ్రూప్ 4 పరీక్షలకు సిద్ధమయ్యేందుకు అవసరమైన స్టడీ మెటీరియల్‌ను ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో ఆయన సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లాలో ఎంతో మంది యువతీ యువకులు ఉన్నత చదువులు చదివి ఉద్యోగాలు రాక నిరుద్యోగ సమస్యతో ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొంటున్నారన్నారు. ప్రస్తుత పోటీ పరీక్షలకు సిద్ధమైన వారందరికి కావలసిన అన్ని రకాల స్టడీ మెటీరియల్‌ను అందిస్తున్నామన్నారు.

చిరుధాన్యాల వంటకాలతో ఆరోగ్యం



చిట్యాల: మాట్లాడుతున్న ఎంపీపీ వినోద

చిట్యాల: చిరుధాన్యాలతో వండిన వంటలతో ఆరోగ్యం లభిస్తుందని ఎంపీపీ వినోద, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ జయప్రద అన్నారు. మండల కేంద్రంలోని రైతు వేదికలో సోమవారం పోషణ పక్వాడా కన్వర్జెన్సీ సమావేశం ఏర్పాటు చేసి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నేటి నుంచి ఏప్రిల్ 3 వరకు ప్రతి గ్రామాల్లో చిరుధాన్యాల వంటకాలపై, వ్యక్తిగత శుభ్రతపై, స్కూల్స్, హాస్టల్స్, గ్రామాల్లో ఉన్న ప్రజలందరికీ అవగాహన కల్పించడం జరుగుతుందని అన్నారు. ఐదు శాఖలు సమన్వయంగా పనిచేస్తూ ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరుగుతుందని అన్నారు. ఈ సందర్భంగా పోషన పక్వాడా ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఒడితల పీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ మౌనిక, ఐకేపీ మండల్ ప్రెసిడెంట్ నవత, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

సద్వినియోగం చేసుకోవాలి

టేకుమట్ల: అంగన్‌వాడీ కేంద్రాలను అర్హులందరూ సద్వినియోగం చేసుకోవాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సరోజన అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ఎంపీపీ రెడ్డి మల్లారెడ్డి, జెడ్పీటీసీ పులి తిరుపతిరెడ్డి అధ్యక్షతన పోషణ అభియాన్‌లో భాగంగా పోషణ పక్వాడ్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ గ్రామాల్లో ఉన్న అంగన్‌వాడీ సెంటర్లను గర్భిణులు, బాలింతలు, పిల్లలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం ఎంపీపీ, జెడ్పీటీసీ మాట్లాడుతూ.. నూతన అంగన్‌వాడీ భవనాల నిర్మాణానికి రాష్ట్ర మంత్రితో మాట్లాడి నిర్మాణానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

కంటి వెలుగు శిబిరం ప్రారంభం

కన్నాయిగూడెం: కంటి వెలుగు శిబిరాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ సిద్దబోయిన సాగర్ అన్నారు. మండలంలోని ఏటూరు గ్రామ పంచాయతీలో సోమవారం కంటి వెలుగు కార్యక్రమాన్ని సర్పంచ్ ప్రారంభించి మాట్లాడారు. కంటి వెలుగు శిబిరంలో ప్రతి ఒక్కరూ పరీక్షలు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ చిట్యాల శైలజ, పంచాయతీ కార్యదర్శి స్వరూప, డాక్టర్ అభినందన్ రెడ్డి, రమణకుమారి, భాగ్య, ఊర్మిల పాల్గొన్నారు.

మానవులపై రేడియేషన్ ప్రభావం

మహదేవపూర్: పెరుగుతున్న టెక్నాలజీతో రేడియేషన్ అధికం అవుతుందని, దాంతో మానవ జీవన విధానంపై ప్రభావం పడుతుందని ప్రభుత్వ కాలేజీ ప్రిన్సిపల్ రహత్‌ఖానమ్ అన్నారు. ప్రపంచ పిచ్చుకల దినోత్సవాన్ని జంతు శాస్త్ర అధ్యాపకుడు డాక్టర్ రాజు ఆధ్వర్యంలో సోమవారం కళాశాలలో నిర్వహించారు.. ఈ సందర్భంగా రహత్ ఖానమ్ మాట్లాడుతూ.. జీవన శైలిలో పెనువేగంగా వచ్చిన మార్పులకు అనుగుణంగా పిచ్చుకలు అంతరించి పోతున్నాయని అన్నారు. పచ్చదనం, పళ్లు, ఆహార ధాన్యాల ఉత్పత్తి తగ్గడం పిచ్చుకలు అంతరించి పోవడానికి కారణాలని అన్నారు. డాక్టర్ రాజు మాట్లాడుతూ.. మానవుడు పెంచుకుంటున్న సాంకేతిక పరిజ్ఞానం పిచ్చుకల మనుగడకు శాపంగా మారిందన్నారు. మొబైల్ ఫోన్ తరంగాల రేడియేషన్, కాలుష్యం, వివిధ రకాల కారణాలతో ప్రకృతి నుంచి కనుమరుగవుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో రజిత, పరుశురాం, మున్నయ్య, రాజేందర్, డాక్టర్ శ్రీనివాస్, రవీందర్, ఆత్ర, మహేష్ అధ్యాపకేతర బృందం వేణుగోపాల్, రవీందర్, వెంకటయ్య, శివ, భాగ్యలక్ష్మి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న రహత్‌ఖానమ్

విశ్రాంతి భవనం నిర్మించాలని వినతి

కన్నాయిగూడెం: మండలంలోని ఐలాపూర్ సమ్మక్క సారలమ్మ వన దేవతల పూజారులకు విశ్రాంతి భవనం, దేవతల కానుకలు ,బంగారం, వెండి తోపాటు కానుకలగా పడ్డ వస్తువులను భద్రపరుచుటకు భవనం ఏర్పాటు చేయాలని పూజారుల సంఘం ఆధ్వర్యంలో ఐటీడీఏ పీఓ అంకిత్‌కు సోమవారం వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో పూజారుల సంఘం అధ్యక్షుడు రవి,'సురేష్, నాగేష్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



వినతిపత్రం అందజేస్తున్న పూజారులు